తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
13 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# మద్యం మాఫియా

# "సిండి"కేట్ గాళ్ళు"..



- లక్షల్లో కొనుగోలు కోట్లల్లో అమ్మకాలు
- ఏజెన్సీ ప్రాంతంలో ఏరులై పారుతున్న మద్యం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

దమ్మపేట జనవరి 12 (జనం సాక్షి):
దమ్మపేట మండలంలోని ప్రభుత్వం ద్వారా అధికారికంగా అనుమతులు తీసుకొని నడుపుతున్న మద్యం దుకాణదారులు సిండికేట్ గా ఏర్పడి లక్షల్లో మద్యం కొనుగోలు చేస్తూ కోట్లను గడిస్తున్నారు.అది ఎలాగో అని ఆలోచిస్తున్నారా ఏజెన్సీ ప్రాంతంలో చదువు రాని నిరక్షరాస్యులు ఎక్కువ అవడంతో కూలి పనులకు వెళుతూ పని భారాన్ని తట్టుకోలేక మద్యం దుకాణం వైపు వెళ్లి ఏజెన్సీ ప్రాంత వాసులు మద్యం పుచ్చుకొని తమ కష్టాన్ని మరిచిపోతుంటారు.ఇదే అదునుగా భావించిన సిండికేట్ గాళ్లు తమకు వచ్చే ఆదాయం సరిపోక బెల్టు దందాను ప్రోత్సహిస్తూ ఒక్క క్వాటర్ మందుపై అదనంగా 40 రూపాయలు నుంచి 60 రూపాయలు గడిస్తూ ఏజెన్సీ ప్రాంత ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ వారిని ఆర్థికంగా చిదిమేస్తూ వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు.ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకం అని పెద్దపెద్ద బ్యానర్లను కట్టి ఏజెన్సీ ప్రాంత వాసులకు కావలసిన మందును షాపులలో అందుబాటులో ఉంచకుండా బెల్టు షాపులకు విక్రయిస్తూ అధిక లాభాలను అందిపుచ్చుకుంటున్నారు.సుమారుగా వారు తాగే ఒక్క క్వార్టర్ మందు ధర 180 రూపాయలు ఉండగా వైన్ షాపుల్లో అందుబాటులో లేక వైన్ షాపు వారు అందుబాటులో ఉంచక బెల్టు షాపులకు వెళితే అక్కడ అదే క్వార్టర్ ధర 230 రూపాయల నుంచి 240 రూపాయలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో ఒక్కో క్వార్టర్ కు 50 నుంచి 60 రూపాయలు అదనంగా ఏజెన్సీ వాసులు తమ జేబులు చిల్లు చేసుకొని తమ శ్రమను కష్టాన్ని మద్యం మాఫియాకు ముట్ట చెబుతున్నారు. మద్యం మాఫియా బెల్టు షాపుల దందాను ప్రోత్సహిస్తూ ఏజెన్సీ వాసుల కాయ కష్టాన్ని సొమ్ము చేసుకుని మిగతా 10లో..



## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

పాల్వంచ, జనవరి 12 (జనంసాక్షి):
జనంసాక్షి ఆధ్వర్యంలో రూపొందించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పొంగులేటి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షమై.. ప్రతి వార్తా కథనం ప్రజల్లో చైతన్యం నింపేదై.. అక్షరాలను చరాలుగా మలిచిన జనంసాక్షి దినపత్రిక యూజమాన్యానికి, పాత్రికేయులు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. జనంసాక్షి అనుదినం జనస్వరమై ముందుకు సాగుతోం దన్నారు. ఈ పత్రిక మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని, ఏడాది నూతన శకానికి నాంది కావాలని ఆకాంక్షించారు. మీడియా రంగాన్ని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ సమాచారశాఖ మంత్రిగా కృతజ్ఞతలు చెబుతు న్నానన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపే దిశగా పత్రికలు ముందుకు సాగాల న్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనంసాక్షి బ్యూరో ఇమంది ఉదయ్ కుమార్, పాల్వంచ రిపోర్టర్ పోలోజు కృష్ణమాచారి, గరికే యాదగిరి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్వరాష్ట్ర సమరయోధ దిన పత్రిక 'జనంసాక్షి' 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనంసాక్షి దినపత్రిక నిత్యం వాస్తవ కథనాలతో ప్రజాదరణ పొందిందని, ప్రజా సంక్షేమం కొరకు సమస్యలు వెలికితీయడంలో జనంసాక్షి దిన పత్రిక ముందంజలో ఉంటుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు పత్రికలు వారధిగా పనిచేస్తాయని తెలిపారు. ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు రాజకీయ పార్టీల సర్వేలలో నిష్పక్షపాతంగా ఫలితాలను ముందుగానే బయట పెట్టేది జనంసాక్షి పత్రిక అని, జనంసాక్షి ఫలితాల అంచనాలు ఎప్పుడు తప్పు కాలేదని, ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహించిన సర్వేలో జనంసాక్షి సర్వే ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఐ ఎన్ టి యు సి మాజీ అధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, మంద నాగరాజు, గుగులోతు కిషోర్ నాయక్, బెల్లంకొండ రామారావు, వాసుదేవరావు, భజన ప్రసాద్, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, దాసరి సాంబ, చిప్ప రాజు, బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్, ప్రింట్ మీడియా గౌరవాధ్యక్షులు ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రవీణ్ కుమార్ తోపాటు జనంసాక్షి విలేఖరి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.




## విజేతలకు బహుమతులను అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ బ్యూరో,జనవరి12,జనం సాక్షి**
పట్టణంలోని ఎన్ జి కళాశాలలో ఆర్గనైజర్స్ నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, పుట్టా రాకేష్,దొంగరి నరేందర్ యాదవ్, గుండెగోని సాయి,ఉమర్ షరీఫ్,నల్లగొండ అశోక్, సుధాకర్ రావు, శివ,అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం లక్ష్మారెడ్డిలతో కలిసి గెలుపొందిన జట్లకు షీల్డ్,నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, పానగల్ పిఎసిఎస్ చైర్మన్ అలకుంట్ల నాగరత్నం రాజు, ఇంతియాజ్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గత పదేండ్లు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో పాడిపంటలతో, ప్రభుత్వ పథకాలతో పండుగలన్ని ఆనందంగా జరుపుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏడాది, పండుగలు మారుతున్నాయి తప్ప కొత్తగా జరిగిందేమి లేదన్నారు. ఈ సంక్రాంతి పండుగతో అయినా అభివృద్ధికి అడుగులు పడాలని కోరుకుందామన్నారు.ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

# గుర్తుకొస్తున్నాయి.. జ్ఞాపకాలు..

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**నాటి మిత్రులు ఒకే చోట కలిసిన ఆనందం**

**చరవాణి లో బంధీ చేసుకున్న జ్ఞాపకాలు**



చిట్యాల జనవరి 12(జనం సాక్షి) చిట్యాల మండలము నేరడ గ్రామంలో 2004-05 సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషంగా గడిపారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరము ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల తర్వాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మమ్మల్ని చదువుతో క్రమశిక్షణతో తీర్చిదిద్దారు ఈరోజు మేము జీవితంలో స్థిరపడడానికి నాడు మీరు చెప్పిన చదువులు క్రమశిక్షణ ఎంతో దోహద పడ్డాయని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్



నేరేడుచర్ల జనవరి 12 (జనంసాక్షి) మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు మండల కోశాధికారిగా పదవి బాధ్యతలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ స్టేట్ డిసిప్లినరీ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు నూతనంగా ఎన్నికైన గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ తెలిపారు.నాపై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని అన్నారు.నా ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి స్టేట్ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి,కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నా వెన్నంటే ఉండి నను ప్రోత్సహిస్తున్న మాజీ మండల అధ్యక్షులు, నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన పాల్తనబోయిన విజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.




### స్వామి వివేకానంద స్ఫూర్తితో

## యువత ముందుకు సాగాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో ముందుకు సాగాలన్నారు.స్వామి వివేకానంద మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని, వాటిని యువత ఆచరించాలని అన్నారు.విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని వారు గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాలని,తద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు.అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మిమిక్రీ ఆర్టిస్ట్ నరేందర్ దేవరకొండ స్వామి వివేకానంద మీద రచించి పాడిన పాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యువజన క్రీడల అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్నాకర్ రెడ్డి, తల్లమల హుసేన్, చలమల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ప్రాణాలు తీస్తున్న చైనా మాంజాను

## వెంటనే బ్యాన్ చేయాలి

**రోడ్లపై చైనా మాంజాలు అడ్డుగా తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి**

**చైనా మాంజా అమ్మినవారిపై చర్యలు తీసుకోవాలి**

**పి.వై. ఎల్.పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ**



భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (జనం సాక్షి): చైనా మాంజ వాడకం దాని దుష్ఫలితాలపై అవగాహన కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శివ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంతోమంది గాలిపటాలు ఎగిరేసుకుంటూ వారి ఆనందోత్సవంలో సంబరాల్లో ఉంటారు. వేలాది లక్షలాది గాలిపటాలు తెగిపోతూ రోడ్లపై మాంజాలు అడ్డంగా పడిపోతూ ఉంటున్నాయని, ఆ దారిలో వెళ్లే ఎంతోమంది అవి మెడకు బిగుసుకొని ప్రమాదాలకు గురవుతున్నారని, కొంతమంది ప్రాణాలు కూడా పోయాయని, ఇలా అనేక ఘటనలు పక్షులు, మనుషుల ప్రాణాలు పోతున్న వీటిపై ప్రభుత్వం ఇప్పటివరకు కూడా ఎలాంటి ప్రచారాలు లేదా కఠినంగా ఈ మాంజా నిషేధించడం కొరకు పూనుకోలేదని, సంతోషంగా జరుపుకునే పండుగ ప్రమాదాలకు కారణమయ్యి , కుటుంబాల్లో తీరని వ్యధను మిగిలుస్తున్నారని, ప్రభుత్వాలు తక్షణమే చైనా మాంజాను నిషేధించి మాంజా అమ్మినవారిపై తగిన శిక్ష వేయాలని దీనిపై విస్తృత ప్రచారాలు జరిపాలని కోరుకుంటున్నామని శివ అన్నారు.

### ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నాంపల్లి,జనవరి 12 జనం సాక్షి : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



కొండమల్లేపల్లి, జనవరి 12 జనంసాక్షి : జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గుమ్మడపల్లి గ్రామంలో ఆదివారం జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానంద జయంతి వేడుకలకు జన చైతన్య యువజన సంఘం యువకులతో పాటు రాజకీయ పార్టీల నేతలు హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభలు సమావేశాలు పాదయాత్రలు సద్భావన పరుగులతో స్వామి వివేకానంద ప్రవచించిన బోధనల ఆవశ్యకత గుర్తుచేశారు.జాతిని జాగృతం చేసిన వివేకానందుని బోధనలు నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన నాయకులు షేక్ ఫయాజ్, కొండమీది శంకర్, కొత్తగొల్ల నరసింహ యాదవ్, నేతాళ్ళ నాగరాజు, మహేష్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు బోడ యాదయ్య యాదవ్, ఆదిరాల రాము, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ బొడ్డుపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ పంచాయితీ సెక్రటరీ మారం వెంకట్ రెడ్డి, ఆదిరాల రమేష్, గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాన.. ఖేలో వాలీబాల్ టోర్నమెంట్

పి.ఏ.పల్లి,జనవరి 12 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం చింతల్ తండా గ్రామ పంచాయతీ నందు స్థానిక యువకులు వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించారు.ఈ సందర్భంగా టోర్నమెంటును గ్రామపంచాయతీ కార్యదర్శి ఇరిగి గణేష్,స్థానిక యువకులతో కలిసి ప్రారంభించారు.పంచాయతీ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడలు మానసికోత్సవానికి తోడ్పడు తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీం మోహన్,విజయ్, నరేష్,అంజి,శివప్రసాద్,హుస్సేన్,సునీల్,లాల్,దశ్రు, జిలేందర్ మరియు గ్రామ పెద్దలు,యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మాడ్గులపల్లి, జనవరి 12 (జనంసాక్షి):



నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి రేషన్ షాపు ల ద్వారా 14రకాలని త్యావసరసరుకులు అందించా లని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి వేములపల్లి మాజీ వైస్ ఎంపిపి పాదురుగోవర్ధన,మిర్యాలగూడ ఐద్వా టూటౌన్ అధ్యక్షురాలు కంచర్ల ఊర్మిళ అన్నారు.అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మిర్యాల గూడ పట్టణం సీతారాం పురంలో ఇంటింటితిరిగి సంతకాల సేకరణచేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూపెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యంతోపాటు 14 రకాల నిత్యవసరవస్తువులు సరఫరాచేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘంప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతంచేసి రేషన్ షాపులలో సన్న బియ్యం తోపాటు 14రకాల నిత్యావసర సరుకులు అందజేయాలని ఇద్వా చేపట్టిన సంతకాలు సేకరణకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, ప్రజల అభిప్రాయాల నివేదికను ప్రభుత్వానికిపంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు దీప నాగేశ్వరి. సైదమ్మ. సుల్తానా జరీనా తదితరులు పాల్గొన్నారు.



## గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

టేకులపల్లి, జనవరి 12 (జనంసాక్షి):
గ్రావిటీ ప్రీమియర్ పాఠశాల టేకులపల్లి లో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టేకులపల్లి లోని మహిళా మణులకు ఆదివారం ముగ్గుల పోటీలు పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి, కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలలో మహిళలు ఉత్సాహం గా పాల్గొని తమ తమ ప్రతిభను చాటినారు. ముగ్గుల పోటీలలో విజేతులను సెలెక్ట్ చేసి వారికి బహుమతులను ప్రధానం చేశారు.బోడు కొత్తగూడెం కు చెందిన పి జగదీశ్వరి విజేతగా నిలవడంతో ప్రథమ బహుమతిని గ్రైండర్ను అందజేశారు. టేకులపల్లి కి చెందిన సుప్రియ ద్వితీయ బహుమతిని గెలుపొందడంతో మిక్సీని బహుమతిగా అందజేశారు. టేకులపల్లి కి చెందిన సుమలత తృతీయ బహుమతిగా ఫ్యానును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు హాజరయ్యారు.



## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా దుబ్బ రూప అశోక్ సుందర్



నల్లగొండ టౌన్, జనవరి12, జనంసాక్షి
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు లో భాగంగా మహిళా కాంగ్రెస్ పార్టీలో విశేష సేవలకు గాను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా దుబ్బ రూపా అశోక్ సుందర్ ని నియమించారు.ఈ సందర్భంగా వారు ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇల్లందు జనవరి 12 జనంసాక్షి:



ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్ళు రహదారిలో గల జండాల వాగు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది భద్రాచలం ముక్కోటి ఉత్సవంలో వరలక్ష్మి ఈవెంట్ ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్స్ కు సంబంధించిన మెటీరియల్ లోడ్ తీసుకు వస్తున్న డీసీఎం వాహనం భద్రాచలం నుండి వేములవాడకు వెళుతున్న క్రమంలో ఇల్లందులోని జండాల వాగు క్రాసింగ్ వద్ద లచ్చగూడెం నుండి ఎట్టి నరేష్ 27 ద్విచక్ర వాహనం (TS 28L3826) పై వస్తున్న క్రమంలో గేదెలను తప్పించ బోయి క్రమంలో ఎదురుగా వస్తున్న డీసీ వాహనం (TS01UB3074) ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న నరేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది నరేష్ యాక్సిడెంట్ అయినా విషయం తెలిసిన సీఐ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతి చెందిన నరేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పండుగకు ఒక రోజు ముందు ఇలా జరగటం పట్ల లచ్చగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడవాలి

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం, జనవరి 12 (జనం సాక్షి):
స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడవాలని, యువత ఈ దేశానికి వెన్నెముకని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు మువ్వ దమయంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి దక్కుతుందన్నారు. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడ న్నారు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టిందనీ, ఎంతో మంది అతనికి శిష్యులయ్యారనీ కొనియాడారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే అన్నారు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి, దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడనీ 39 ఏళ్ళ వయసు లోనే మరణించాడని, అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందని వివరించారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సంబధిత అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, నాయకులు, శ్రీ రామకృష్ణ సేవాసమితి ప్రతినిధులు, మహిళలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- **జయంతి సందర్భంగా సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**
- **వివేకనంద జయంతి సందర్భంగా రక్తదానం చేసిన స్థానిక యువకులు**
- **మండల అభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**
- **కాంగ్రెస్ నాయకులు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

పి.ఏ.పల్లి,జనవరి 12 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు,సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక యువకులు, గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, గ్రామస్తులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ని శాలువాలతో సత్కరించారు. డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలి అని యువకులకు సూచించారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పెద్దలు,యువత ముందుకొస్తే నా వంతుగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా గాని,పరోక్షంగా గాని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన సూచించారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ పెద్దలు,యువకులు తన దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చడానికి తన వంతుగా ప్రయత్నిస్తానని అన్నారు.అనంతరం సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించి బిపి,షుగర్ వ్యాది గ్రస్తులకు పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చి మందులు పంపిణీ



చేశారు.అనంతరం స్థానిక యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు వంగాల శ్రీనివాస్ రెడ్డి,గోర్ల శ్రీనివాస్ యాదవ్,ఘనపురం శంకర్,బొడ్డుపల్లి మహేందర్,సంకు జానారెడ్డి, బొల్లిగొర్ల కొండల్, నాగేష్, శ్రీనివాస్,కోటేశ్, లక్ష్మయ్య,రవి,నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి దుర్మార్గం

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్



టేకులపల్లి, జనవరి 12 (జనం సాక్షి):
యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడి దుర్మార్గమని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు,ప్రతి విమర్శలు సహజమని, కానీ కాంగ్రెస్ ఏర్పడ్డాక విష సంస్కృతిని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.ఇలాంటి దాడులతో ఏమి సాధించలేరని, ప్రజలు గమని స్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బిజెపి జిల్లా కౌన్సిలర్ గా నిడదవోలు నాగబాబు

**- మండల అధ్యక్షునిగా ముత్యాల శ్రీనివాస్ ఎన్నిక**



భద్రాచలం జనవరి 12 (జనం సాక్షి): భద్రాచలం మండలం శాఖ నుంచి బిజెపి జిల్లా కౌన్సిలర్ గా నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు గా ముత్యాల శ్రీనివాస్ రాష్ట్ర ఎన్నికల అధికారి యాదల లక్ష్మీనారాయణ సిఫారసు మేరకు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాకు సహకరించిన మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్, ఇజ్జడ గిరీష్, దినేష్ భద్రాచలం మండల కమిటీ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు జరిగే గిరిజన దర్బార్ రద్దు



భద్రాచలం, జనవరి 12, (జనం సాక్షి): ప్రతి సోమవారం ఐటీడీలో జరిగే గిరిజన దర్బార్ ను భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించినందున రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భోగి పండుగ సెలవు కావడంతో ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా రద్దు చేయడం జరిగింది అని, ఆదివాసి గిరిజన ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయం కు రావద్దని ఆయన పేర్కొన్నారు.

## మహిళలు అన్నీ రంగాలలో
# మరింత అభివృద్ధి చెందాలి..!

**4వ, వార్డ్ లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు..**

భద్రాచలం, జనవరి 12 (జనంసాక్షి): మహిళలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఎం సింధుజ అన్నారు. ఆదివారం స్థానిక గొల్ల బజార్లో బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవ సభలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో పేరు ఉందని అన్నారు. ముగ్గుల పోటీల్లో మహిళలు అందరూ ఎంతో పోటీపడి ముగ్గులు వేశారని, కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారందరికీ, విజేతలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలకు జడ్జిలుగా కే లక్ష్మి, అపర్ణ, పి సునీత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్ లేడీ సీతారత్నం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, బండారు శరత్ బాబు, గద్దం స్వామి, ఐద్వా నాయకులు డి లక్ష్మి, ఎన్ లీలావతి, జి నాగలక్ష్మి వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు బండారు సరస్వతి, జీ పద్మావతి, సిహెచ్ విశాలాక్షి, సిహెచ్ మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి డి అక్షయ రెండవ బహుమతి కే దుర్గా మూడవ బహుమతి పి తేజస్విని గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.





## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారంతో భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొక్క నాటి స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు ప్రతి ఒక్కరికి పెన్నులు అందజేయటం జరిగింది. రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొండ్రు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానంద యొక్క గొప్పతనాన్ని యువకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు భూక్యా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివేకానంద భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూయువ కేంద్ర సంఘటన్ బూర్గంపహాడ్ మాజీ వాలంటీర్, ఆర్గనైజేషన్ అధ్యక్షులు బానోత్ వెంకటేశ్వర్లు, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీను, స్థానిక వ్యాపార వేత్త సింగం శరభారెడ్డి, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి



టేకులపల్లి, జనవరి 12 (జనం సాక్షి): స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఆదివారం టేకులపల్లి లో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్స్ సెల్ జిల్లాకన్వీనర్ హాథిరామ్ నాయక్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజంలో మంచి మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, గంజాయి డ్రగ్స్ కు బానిస కాకుండా మంచి మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ మండల అధ్యక్షులు తేజావత్ శంభు, అప్పారావు,సురేష్, నరేష్,సూర్య,బాల, తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య అన్నదాన పథకానికి
## రూ 1 లక్ష వితరణ

భద్రాచలం, జనవరి 12 (జనంసాక్షి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ మండలం కొత్తపేట స్నేహపురి కాలనీకి చెందిన మారెళ్ళ వెంకట అనిల్ కుమార్, నమిత దంపతులు రూ.1 లక్ష వితరణగా అందజేశారు. ఆదివారం ఆలయానికి విచ్చేసిన వారు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయి బాబాకు రూ. 1 లక్ష చెక్కును అందజేసి రసీదును స్వీకరించారు. దాతను దేవస్థానం అధికారులు సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



## ఆదివాసీ గిరిజనులను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్



పాల్వంచ, జనవరి 12 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులను మోసం చేస్తుందని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రునాయక్ పేర్కొన్నారు. ఆదివారం పాల్వంచలో ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న రైతు రుణమాఫీ అందక ఏజెన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతర రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లక్షల కోట్లతో మూసీ నదీ సుందరీకరణ పేరుతో కాదు గిరిజన అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. ఐటిడిఎలో పాలకమండలి ఎప్పుడు నిర్వహిస్తారు? ఇప్పటి వరకూ ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఎన్ని బోర్ వెల్స్, ఎన్ని సోలార్ లైట్స్ ఇచ్చారు, రైతులు దున్నుకుంటున్న ఎన్ని ఎకరాలకు పట్టాలు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోతే బ్యాంకుల నుండి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కొరకు అప్పులు తీసుకోవాలని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి లంబాడా సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు.

## పాండురంగాపురంలో
## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాల్వంచ, జనవరి 12 (జనంసాక్షి): మండలంలోని పాండురంగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో 2012-2013లో విద్యనభ్యసించిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 12ఏళ్లు పూర్తి కావడంతో కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా జరుపుకున్నారు. హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన గణిత ఉపాధ్యాయులు ప్రభాకరరావు నివాళులు అర్పించారు. అంతే కాకుండా అప్పటి పాఠశాల హెచ్ఎం సరస్వతి, వీరభద్రం, సైదులు, రాంబాబు, నాగరాజు, వనజారాణి, మధువాణి, ఉపాధ్యాయులను ఘనంగా శాలువ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# జనం సాక్షి 2025
# క్యాలెండర్ ఆవిష్కరణ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 12 (జనంసాక్షి): టి యు డబ్ల్యు జె (ఐ జె యు )జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జనం సాక్షి 2025 క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కు తెలిసేలా వార్తలు రాస్తూ ఇటు ప్రభుత్వం కు ప్రజలు కు మధ్య వారధి పనిచేస్తున్న జనం సాక్షి పత్రిక మరెంతో మంది మన్ననలు పొందాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీదేవిపల్లి జనం సాక్షి రిపోర్టర్ చావల పురుషోత్తం, బి జె పి మండలం అధ్యక్షులు మాలోత్ గాంధీ, మిరియాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు సీఐటియు తోనే పరిష్కారం

## సిఐటియు లో చేరిన పెయింటింగ్ వర్కర్స్



కారేపల్లి,జనవరి12(జనంసాక్షి): కార్మికుల సమస్యలు సిఐటియు తోనే పరిష్కారం అవుతాయని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి బాగం రామ నర్సయ్య భవన్ లో కేలోత్ రవి అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సిఐటియులో చేరారు వారికి సంఘం సభ్యత్వాలు ఇచ్చి సిఐటియు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి, కార్మికులకు బీమా సౌకర్యంను సాధించుకోగలిగామన్నారు. సిఐటియు మార్గదర్శకంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసే పోరాటాలతో పాటు పని ప్రదేశంలో జరిగే సమస్యల పరిష్కారంకు నిరంతరం కఅషి చేస్తుందన్నారు. భవన నిర్మాణ రంగంలో 56 విభాగాలకు చెందిన కార్మికులు ఉన్నారని వారందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను లబ్ధి చేకూరాలని సిఐటియు ఆకాంక్ష అని అన్నారు. కార్మికుల సమస్యలకు సీఐటీయు పరిష్కార వేదిక అని అనానన్ర్త. కేంద్రంలోని బిజెపి కార్మిక హక్కులను కాలరాస్తు కార్మిక, కర్షక వ్యతిరేక నిర్ణయాలు





తీసుకుంటుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటల పని విధానం, కార్మికుల ఇవ్వాల్సిన అదనపు సౌకర్యాలు లేకుండా చేయటానికి 29 కార్మికుల చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. సిఐటియులో చేరిన ప్రతి కార్మికుని కి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మణాచారి, మేడికొండ నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి శనగ రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, నాయకులు ముక్కా సీతారాములు, ఎస్.శివ తదితరులు పాల్గన్నారు.

పెయింటర్ మండల కమిటీ ఎన్నిక

పెయింటర్స్ యూనియన్(సీఐటీయు) మండల అధ్యక్షులుగా ఎస్. శివ, కార్యదర్శిగా ఎస్. కే. పాషా, ఉపాధ్యక్షులుగా బీ.సుమన్, సహాయ కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా ఈ.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులుగా పీ.అనంత రాములు, వై.వీరేందర్, దేగల రాంబాబు, వడ్లకొండ సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## మణుగూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి శ్యామ్

మణుగూరు, జనవరి 12 (జనం సాక్షి): మణుగూరు మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడుగా మిట్టపల్లి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కమ్యూనిటీ హాల్ లో గవర్నర్ కొత్త వెంకటేశ్వర రావు, ఆర్ సి శ్రీలత, ఐపీసీ లు పెండ్యాల రోజా, బండారు నరసింహా రావు చేతుల మీదుగా కాలర్, బ్యానర్ అందజేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ... వృత్తిలో రాణిస్తూనే కులమతాలకు అతీతంగా వాసవీ క్లబ్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ సేవలను విస్తరించేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకారం అందించిన దోసపాటి వెంకటేశ్వరరావు, బండారు నరసింహ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు కంకటాల సాయి, స్వరాజ్యం, సుగ్గల ఇందుమతి తదితరులు ఉన్నారు.

## రెండోసారి బిజెపి పెనుబల్లి మండల అధ్యక్షులుగా బొర్రా నరసింహారావు నియామకం



పెనుబల్లి, జనవరి 12 (జనం సాక్షి ): పెనుబల్లి మండల బిజెపి అధ్యక్షులుగా రెండవసారి బొర్రా నరసింహారావును తిరిగి నియామకం చేయటం జరిగింది ,బొర్రా నరసింహా రావు మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా ,రాష్ట్ర పార్టీ ఆయనను తిరిగి నియామకం చేయడం జరిగింది, ఈ సందర్భంగా బొర్రా నరసింహారావు మాట్లాడుతూ రెండవసారి తన మీద నమ్మకంతో ,విశ్వాసంతో తిరిగి నియమించడం సంతోషంగా ఉందన్నారు, మండలంలో పార్టీ అభివృద్ధికి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని అ న్నారు, రెండవసారి నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా నని అన్నారు,అంతేగాకుండా ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ కి, పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావుకి, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు కి ,సుదర్శన్ మిశ్రాకి,జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ కి, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజుకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడికి ఎమ్మెల్యే నివాళులు





టేకులపల్లి, జనవరి 12(జనం సాక్షి): టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ పంచాయతీలోని వెంకట్యాతండ గ్రామానికి చెందిన బోడా వాస్య కుమారుడు బోడా శ్రీనివాస్ అనే యువకుడు శనివారం ఖమ్మంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం వెంకట్ యా తండాలోని వారి గృహానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సులానగర్ గ్రామానికి చెందిన గండమల్ల సామేలు కుటుంబ సభ్యులను పరామర్శించి,సంతాపాన్ని తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యా నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, రాస మల్ల నరసయ్య, లింగయ్య, వెంకన్న, శ్రీను,తరుణ్,భద్రం, బాణోత్ భద్రు, హేమల, చందు, శ్రీను,శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి

### రెండున్నర గంటలు నిలిచిన గూడ్స్



కారేపల్లి,జనవరి12(జనంసాక్షి): గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఈద్గా సమీపంలో మేత మేస్తున్న గేదెలు నీటి కోసం సమీపంలో ఉన్న వాగువైపుకు రైల్వే ట్రాక్ దాటి వెళు _న్నాయని అదే సమయంలో డోర్నకల్ నుండి కొత్తగూడెం వెళు _న్న గూడ్స్ రైలు వాటిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 12 గేదెలు మృత్యువాత పడ్డాయి. గేదెలపై నుంచి గూడ్స్ రైలు దూసుకెళ్లటంతో రైలు క్రింద గేదెలు ఇరుక్కపోయాయి. ప్రమాద విషయాన్ని గూడ్స్ డ్రైవర్ కారేపల్లి స్టేషన్ మాస్టర్ తెల్పటంతో రైల్వే సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకోని గూడ్స్ క్రింద ఇరుక్కపోయిన గేదెలను తొలగించే పనిని చేపట్టారు. దీంతో రైలు రెండున్నర గంటలు ట్రాక్ పైనే నిలిచి,ఆట్రాక్ పై ఇతర రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. మృతి చెందిన గేదెలు కారేపల్లికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

## ప్రజాపోరాటాలకు ఊతం ఇవ్వండి: సీపీఐ(ఎం)



కారేపల్లి, జనవరి12 (జనంసాక్షి): ప్రజా పోరాటాలకు ప్రజలే ఊతం ఇవ్వాలనిమాజీ ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు, సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య లు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం విశ్వనాధపల్లిలో ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ పోరాటాలకు మద్దతు ఇస్తూ ఆర్థికంగా చేయూత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం సీపీఐ(ఎం) పోరాటాలు చేస్తుందని వారి తెలిపారు. సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజాపోరాటాలపై ప్రభుత్వాలు స్పందిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోకుంటే ఉద్యమాలతో తగిన రీతిలో బుద్ధి చెప్పటం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీపీఐ(ఎం) నాయకులు వల్లభినేని మురళి, కేలోత్ నరేష్, వాంకుడోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ( అన్నపురెడ్డిపల్లి )జనవరి 12, జనం సాక్షి: అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్న గూడెం గ్రామంలో స్థానిక యువకులు గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్న ఐదు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. చంద్ర గుండా అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి జూలూరుపాడు ఏన్కూర్ మండలాల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు







ఖమ్మం, (జనంసాక్షి):
స్థానిక ముస్తఫానగర్ లోని శ్రీ నారాయణ హై స్కూల్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివిజన్ మహిళలందరికి ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ పాల్గొని సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతని తెలియజేశారు. 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, మనోహర్, పసుపులేటి వెంకటేశ్వర రావు, తుపాకుల యల్లగొండ స్వామి ,జబ్బార్ , బేగం, చల్లా ప్రతిభ రెడ్డి, తుపాకుల శ్రీనివాస్, పాఠశాల కరెస్పాండంట్ ఎ. సందీప్ కుమార్, డైరెక్టర్ అనూష భోగి మంటను వెలిగించి చిన్నారులకు భోగి పండ్లను పోశారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరెస్పాండంట్ సందీప్ మాట్లాడుతూ అందరి జీవితాలు ఎప్పుడు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని మనసారా కోరుకుంటున్నానని, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు,18 డివిజన్ పరిసర ప్రాంత ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహనీయుడు స్వామి వివేకానంద

ఖమ్మం, (జనం సాక్షి):
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ హిందుత్వ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానందా అని అన్నారు. యువత మాత్రమే దేశానికి వెన్నెముకలా నిలబడగలదని చాటిచెప్పిన స్వామి వివేకానంద జయంతి సందర్భముగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆ మహనీయని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి,ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గౌడ్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ, మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్, నాయకులు గజ్జల శ్రీనివాస్, జిల్లెల్ల నాగరాజు,పువ్వాడ నాగేందర్, యార్లగడ్డ రాఘవ, రవికుమార్, వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయటమే లక్ష్యం

**భాజపా మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతి రావు**

చంద్రుగొండ, జనవరి 12( జనంసాక్షి):
స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భాజపాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని నూతనంగా భాజపా మండల అధ్యక్షుడుగా ఎన్నికైన నల్లమోతు రఘుపతిరావు అన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీ జిల్లా మండల కమిటీలను ఏర్పాటు చేసింది. దానిలో భాగంగానే చంద్రుగొండ భాజపా మండల అధ్యక్షుడుగా నల్లమోతు రఘుపతిరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్గా గుగులోతు రాజేష్ ను నియమించారు. సందర్భంగా నల్లమోతు రఘుపతిరావు మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులు తమపై వచ్చిన నమ్మకానికి మమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనను నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రుగొండ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా పోటీచేసి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తానని ప్రతి ఒక్కరితో కలుపుకొని పోతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో కృషి చేస్తానన్నారు.

## రిటై ర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహ రించు కోవాలి

**◆టీపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

ఆళ్లపల్లి జనవరి12( జనంసాక్షి)



మండల విలేకరుల సమావేశంలో టిఫీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడుతూ ..రిటై ర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు.ఉద్యోగులపదవి విరమణ వయస్సు పెంచాలనే ఆలోచన మాను కోని, నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలని కోరారు.ఎన్నో ఏండ్లు గా ఉద్యోగం కోసం నిరీక్షస్తు న్న నిరుద్యోగుల కు ఇది గొడ్డలి పెట్టు లాంటి దని, గత ప్రభుత్వం చేసిన తప్పి దాలను, ప్రస్తుతప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అన్నారు.ప్రస్తుతజీవన పరిణామరేటు పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న 61సంవత్సరాలపదవి విరమణ వయస్సు సరి పోతుందని, కేవలం పదవి విరమణ బెనిపిట్స్, గ్రా ట్యూటీ, కమ్యూటేషన్,లీవ్ ఎన్క ష్మెంట్, జి పి ఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించలేక నే ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేయడం విచారకరమని వెంటనే అట్టి నిర్ణయాన్ని మాను కోవాలని డిమాండ్ చేశారు.మార్చి 2024నుండి రిటైర్ అయినప ఉద్యోగి కి, ఉపాధ్యాయునికి ఎలాంటి పదవి విరమణ చెల్లింపులు చేయ క పోవడం దురదృష్ట కరమని, అది వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని, అనేక ఆరోగ్యసమస్యలు తెస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశాస్త్రీ య మైన పదవి విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు చేయూత నివ్వాలని కోరారు.



## కోరిన కోరికలు తీర్చే రెక్కల రామక్క దేవుడు

**◆ఫిబ్రవరి11న ప్రారంభమయ్యే రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయండి**

**◆ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఆళ్లపల్లి జనవరి 12 (జనంసాక్షి)
కోరిన కోరికలు తీర్చే రెక్కల రామక్క దేవుడు జాతర, ఫిబ్రవరి 11న ప్రారంభం కానున్నట్లుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,మాజీ జెడ్పిటిసి హనుమంతరావు అన్నారు. కొమరం వంశీయుల ఆరాధ్య దైవం రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయాలని తేలిపారు.మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో రెక్కల రామక్క వేల్పు జాతర సన్నిధిలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో జరిగిన సమవేశం కొమరం రాంబాబు ప్రభుత్వ టీచర్ అధ్యక్షతన జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కనకయ్య, మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, ఏఈఓ లక్ష్మణరావు, సత్యనారాయణ, కొమరం వెంకటేశ్వర్లు చర్చ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెల 11 నుండి 15 రోజులపాటుగా రెక్కల రామక్క జాతరను నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి రాష్ట్రాలలోని కొమరం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రెక్కల రామక్క ఫిబ్రవరి 11న మండ మెలుగుట, ఒక్క పొద్దుల ఆచారం, నిండు జాతర వనం దేవతను ప్రవేశించడం, మొక్కులు చెల్లించుట, అమ్మవారిని వన ప్రదేశానికి పంపించడం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11న జరుగు జాతరలోపు, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో క్షేత్ర పరిశోదన చేసి పుస్తకం రాసి చరిత్ర నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు కోమరం శంకర్ బాబు, నరసింహారావు, అబ్బయ్య, కాంతారావు, నరసింహరావు పిసి రామారావు, రామ్మూర్తి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, రఘుపతి,సతీష్,వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాతి ముగ్గుల పోటీలు..

**◆రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఖమ్మం రూరల్ ఎస్హెచ్ఓ ముష్క రాజు..**

**◆మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే : దండి సురేష్..**

ఖమ్మం రూరల్, జనవరి 12:(జనం సాక్షి )
ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని మారుతి నగర్‌లో భారత కమ్యూనిస్టు (సి.పి.ఐ) పార్టీ, దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, అఖిలభారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) , మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు తెలంగాణ సాంస్కృతి ..సాంప్రదాయాలను ప్రతిభంభింప చేశాయి. దీనికి ఖమ్మం రూరల్ ఎస్ హెచ్ ఓ ముష్క రాజు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్వయంగా ముగ్గులను పరిశీలించి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు... దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఇంత పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి ముగ్గుల పోటీలను ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... పోటీలలో 700 వందలమంది పాల్గొనగా... ఖమ్మం జిల్లా కోర్టు లాయర్లు ఎం కన్నాంబ , వి . ప్రమీల కే . స్పందన రెడ్డి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, వరంగల్




క్రాస్ రోడ్ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, గ్రామ నాయకులు దండి రంగా రావు, అక్కినపల్లి కరుణాచారి , వెంపటి రాము, బియ్యాల రాజు , లగిశెట్టి రమేష్, బూరెల రాము, యువజన సంఘం సభ్యులు మిర్యాల నరుణ్ తేజ్ ,రెబ్బగుండ్ల గోపి, అక్కినపల్లి దేవయ్య, చింతల ఉదయ్, అక్రమ్ (చోటు), శ్రీరంగం సాయి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బ్యాడ్మింటన్ పోటీలు

నల్లగొండ టౌన్,జనవరి12, జనం సాక్షి
పట్టణంలోని19 వ వార్డు శ్రీనగర్ కాలనీకి చెందిన వింజమూరి లక్ష్మణ్ (లక్ష్మణ్ చికెన్ సెంటర్ ) ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వికాస తరంగిత సంస్థ సభ్యులు యర్రమాద సుజాత,చుక్కారపు మాధవిలు విజేతలని ప్రకటించారు.ముగ్గుల పోటీలో మొదటి బహుమతి అర్చన,రెండవ,మూడో బహుమతి సోనీ, నాలుగో బహుమతి మేఘన గెలుచుకున్నారు. అలాగే పోటీలో పాల్గొన ప్రతి మహిళకు ఒక చీర బహుమతి ఇవ్వడం జరిగింది.బ్యాడ్మింటన్ పోటీలో మొదటి బహుమతి ప్రసాద్ సంపత్ జోడి 2500 రూపాయలు, రెండో బహుమతి సురేష్ వెంకట్ రెడ్డి జోడి1500 రూపాయలు,మూడో బహుమతి భార్గవ్ సాయిరాం జోడి1000 రూపాయలు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో డాన్ స్కూల్ ప్రిన్సిపాల్ బిజ్జు జోసఫ్ , ఎన్వి రావు,రామడుగు యాదగిరి



తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద మొబైల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలు..

**జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మొబైల్స్ అసోసియేషన్ సభ్యులు**
**లేవండి.. మేల్కొండి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న స్వామి వివేకానంద పిలుపు నేటికీ యువతకు స్ఫూర్తిదాయకం.**

దేవరకొండ,జనవరి 12(జనం సాక్షి)
వేదాంత, యోగ తత్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడని,ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలని, ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయని మొబైల్స్ అసోసియేషన్స్ గౌరవ అధ్యక్షులు మునిని సత్యం,అధ్యక్షులు నీలా సుమన్ పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని వివేకానంద మొబైల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు మునిని సత్యం మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు, కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి,దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి, వివేకానంద జయంతి సందర్భంగా ఆమహనీయుడికి నమస్సుమాంజలులు అని అన్నారు. ఈ సందర్భంగా యువతకి యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గోసుల వెంకట్,ప్రధాన కార్యదర్శి గుర్రం రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు విడియాల రవి కుమార్, సముద్రాల శ్రీనివాసులు,గౌరవ సలహాదారులు భాస్కర్, మిషిని అంజిబాబు, ఉపాధ్యక్షులు వినోద్,నేనావత్ కిషన్,నోముల మహేష్, ప్రవీణ్ సురేష్,ప్రశాంత్, గోపి, శ్రీధర్, రవి,గణేష్,నవీన్,పాండు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ అరెస్టు అప్రజాస్వామికం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నాగార్జునసాగర్,జనవరి 12(జనంసాక్షి)
నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో బి.ఆర్.యస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టు ను ఖండిస్తూ ఉమ్మడినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆదివారం నిరసన చేపట్టారు.అనంతరం హిల్ కాలనిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నిన్న జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా కార్యాలయం పరిశీలించుటకు వెళ్తున్న క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి,ఏడాది పూర్తిగా వచ్చింది. శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,హైడ్రా పేరుతోటి మూసి పరిరక్షణ అనేటువంటి కారణం చూపించుకుంటూ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీసులతో కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ల మీద,బిఆర్ఎస్ పార్టీ శిబిరాల మీద పోలీసుల సమక్షంలో దాడులు చేస్తున్నారు.పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.అని అన్నారు.ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ఫార్మా కంపెనీకి,భూసేకరణ విషయంలో అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురి చేశారు.వీరికి అండగా నిలిచిన మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి గారిపై అక్రమ కేసులు పెట్టి,దాదాపు 30 రోజులు అక్రమంగా జైల్లో పెట్టి,తప్పుడు కేసులు తప్పుడు ఆరోపణలు పెట్టి, జైల్లో నిర్బంధించారు.ఈరోజు మాజీ శాసన సభ్యులను భువనగిరిలో తలపెట్టినటువంటి కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో ఎవరి వారిని అక్రమ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండి స్తున్నాం, అన్నారు.ఈ సమావేశంలో నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ హిరేకార్ రమేష్ జీ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సభావత్ చంద్రమౌళి నాయక్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం,సల్లోజు శేఖార చారి,షేక్ షరీఫ్,ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ మక్సూద్,నకిరేకంటి సైదులు,షేక్ జిలానీ,అర్జున్, దుబ్బ ముత్తయ్య,హాజీ, హాజర్,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల్లో ఐక్యత భావం పెంచడం కోసమే ముగ్గుల పోటీలు

నల్లగొండ టౌన్,జనవరి 12, జనంసాక్షి
మహిళల్లో ఐక్యత భావం పెంచడం కోసమే వివిధ వార్డ్ లో సిపిఎం ముగ్గుల పోటీలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు.ఆదివారం 19వ వార్డులో కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన అమూల్య కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందు బాగానే ఉంటున్నారని అన్నారు.సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది.ప్రతి మహిళ ప్రశ్నించిన రోజునే సమాజం పురోగతికి చెందుతుంది. అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో మహిళలు ఎందులో తక్కువ కాదని నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ముగ్గుల పోటీ ద్వారా మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి ఉపయోగపడుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు నర్రా సరళ,ఉమా,సంధ్య, సౌజన్య,కే.ఉమారాణి ,కోట్ల పూజ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం మాజీ కౌన్సిలర్ అవుటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద చిరుమూడి రాములు



కొండమల్లేపల్లి, జనవరి 12 జనంసాక్షి :
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఎదగాలని సూచించారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లిగంటి గోపి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తారయ్య, గంట శీను, వశ్య నాయక్, అంజి నాయక్, రమేష్, విజయ్, మల్లేష్, శివలాల్, సంతోష్, ఉదయ్, చందు, అజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ పై దాడి.. 90 లీటర్ల మద్యం స్వాధీనం

**గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు**

**మర్రిగూడ ఎస్ఐ మునుగాల కృష్ణారెడ్డి**



మర్రిగూడ, డిసెంబర్ 12,( జనంసాక్షి) బెల్ట్ షాపులపై దాడి 90 లీటర్ల మద్యం స్వాధీనం, మర్రిగూడ మండలంలోని బొజ్యా తండాకు చెందిన సభావాత్ సునీల్ అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని సమాచారంతో మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి మరియు సిబ్బందితో కలిసి బెల్ట్ షాప్ పై దాడి చేయగా ఇంటిలో సుమారు 90 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు,



## దాడులు,నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరు

**మండల నాయకులతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి..**

మర్రిగూడ, డిసెంబర్ 12,( జనం సాక్షి)

దాడులు,నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ మూకల దాడికి నిరసనగా తలపెట్టిన భువనగిరి ధర్నా కార్యక్రమాలకు హాజరు కానివ్వకుండా బిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధించిన నేపథ్యంలో ఆదివారం మునుగోడుమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండలంలోని ముఖ్య నాయకులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. వారితో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వం నడపడం చేతకాక ఆ పార్టీ గుండాలతో దాడులకు దిగపడుతున్న వైనం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కార్యాలయాల పైన దాడులకు తెగబడడం అమానవీయ చర్యని అలాంటి వారిపైన వెంటనే క్రిమినల్ కేసులు పెట్టాలని లేకుంటే ఇలాంటి దాడులకు ప్రతి దాడులు తప్పక ఉంటాయని వారు హెచ్చరించారు .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వారిని కలిసిన వారిలో మర్రిగూడ మండల మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ ,ఎఫ్ఎసిఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అంగోత్ హరిప్రసాద్ మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి తదితరులు ఉన్నారు.

## వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

నేరేడుచర్ల జనంసాక్షి 12 (జనంసాక్షి)



వివేకానంద జీవితము యువతకు ఆదర్శమని జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన పలువురు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని,యువకులు ఆయన స్ఫూర్తితో తమ జీవితాన్ని ముందుకు సాగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్య నారాయణ రెడ్డి,బట్టు మధు,కొదమ గుండ్ల నాగేష్,జింకల భాస్కర్, బాల వెంకటేశ్వర్లు,దేవిరెడ్డి నాగి రెడ్డి,తాళ్ళ నరేందర్ రెడ్డి,సోమేష్,రామకృష్ణ,తదితరులు ఉన్నారు.



## గట్టికల్ లో ఘనంగా సంక్రాంతి క్రీడలు ప్రారంభం

ఆత్మకూరు ఎస్..(జనంసాక్షి):

క్రీడలు గ్రామాల్లోని ప్రజల మధ్య ఐకమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి యువకుల్లో ఏదో ఒక క్రీడా నైపుణ్యత కలిగి ఉంటుందని పండుగల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి క్రీడలతో వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని ఆయన అన్నారు.గ్రామంలో కీర్తిశేషులు సామ వీరారెడ్డి, గాదె రోశయ్య, భూపతి భక్కయ్య ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారం తో క్రీడలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన వారిని అభినందించారు.

**తుమ్మల పెంపహాడ్ లో క్రీడలు ప్రారంభం**

మండల పరిధిలోని తుమ్మల పెన్ పాడు గ్రామంలో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి క్రీడలను ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గోనె మురళి,కోశాధికారి కుమ్మరి కరుణాకర్, జెన్కో ఏ డీ ఇ చెవుల వీరభద్రయ్య గోనె సాగర్,చెవుల ఎల్లయ్య,గోనె శ్రీకాంత్,బొందల విక్రమ్,చెవుల జానీ, బొందల అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకనంద జయంతి

ఆత్మకూరు ఎస్.(జనంసాక్షి):



మండల పరిధిలో నీ ముక్కుడు దేవులపల్లి గ్రామం లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి 162 వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు ఇరుగు మధుకర్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని దశ దిశల చాటి చెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కోడి ఉపేందర్ ఇరుగు అశోక్ ఇరుగు కర్ణకర్ కోడి ఉదయ్,నారపాక శ్రీను ఇరుగు మనోజు సారగుండ్ల ఉపేందర్ చైతన్య యువజన సంగ సభ్యులు ఇరుగు మధు మూరగుండ్ల మధు ఒంటెపాక శివ పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుక



హుజూర్ నగర్, జనవరి 12 (జనంసాక్షి):

స్వామి వివేకానంద జయంతి వేడుకను హుజూర్ నగర్ పట్టణంలోని అడ్డోడు సెంటర్లో వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యువతకు వివేకానందుడు ఆదర్శవంతుడుగా నిలిచాడు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోల్లపూడి యోహాన్, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టడ్ కౌన్సిలర్ సులువ చంద్ర శేఖర్, 18వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కుల మల్లయ్య యాదవ్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్, 15 వార్డు ఇంచార్జ్ లచ్చుమల్ల నాగేశ్వరావు, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్ యాదవ్, పట్టణ టౌన్ యూత్ అధ్యక్షులు రేడపంగు రాము, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కస్తాల సైదులు, యూత్ నాయకులు కస్తాల రవీందర్, ఉండేటి కిషోర్, నాగన్న, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నల్లగొండ టౌన్, జనవరి 12, జనం సాక్షి

స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హైదరాబాదు రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద బోధనలు నేటి సమాజానికి ముఖ్యంగా యువత కు అనుసరణీ యమని నేటి యువత వారి మార్గాన్ని అనుసరించి సమాజం లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల యాదగిరి,మెరుగు గోపి,వార్డు ఇంచార్జ్ శామ్ సుందర్ గంజి రాజేందర్ వీరమళ్ళ భాస్కర్,మామిడి సత్తయ్య, రామకృష్ణ రెడ్డి,శ్రీపాద కృష్ణమా చారి,చింతపల్లి రాజి రెడ్డి, వడ్డే దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

నాంపల్లి జనవరి 12 జనం సాక్షి :

నరసింహ మరణం పార్టీకి తీరంలోటు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం దేవత్ పల్లి గ్రామంలో సిపిఐ పార్టీ కార్యకర్త కొత్త గోల నరసింహ పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ,సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శులు ఊరు పక్క వెంకటయ్య,నేతల్లా రాజు,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడిగపాక వెంకటయ్య,శాఖ కార్యదర్శి జక్కుల చంద్రయ్య,కార్యకర్తలు కన్నయ్య,పర్వతాలు, ఇదయ్య,ఉస్మాన్ తదితరులు ఉన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**33వ వార్డులో నాయకులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ స్వాతి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డు గణేష్ చౌరస్తాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైన పలువురు వార్డు ప్రముఖులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను, మన సాంప్రదాయాలను ముందు తరం వారికి అందించాలని అన్నారు. సూర్యడు మకర రాశిలోకి ప్రవేశించే రోజును ప్రజలు మకర సంక్రాంతిగా జరుపుకుంటారని అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలు విశిష్టతను తెలిపేలా ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమని అన్నారు.అనంతరం నాయకులు మీలా వంశీ మాట్లాడుతూ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తనను రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిపించి ఆదరించాలని కోరారు. సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు.ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్దిరెడ్డి భారతి, చల్లా భారతి, పద్మలీల వ్యవహరించారు. ప్రధమ బహుమతిని కళ్యాణి,ద్వితీయ బహుమతి పావని,తృతీయ బహుమతి శ్రీదేవి గెలుపొందారు.విజేతలకు చీరెలు అందజేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కొండపల్లి సాగర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, ఇండ్ల ధనమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర రావు,దండ రవి, నర్సిరెడ్డి, చారి, శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ రెడ్డి,వార్డు మహిళలు పాల్గొన్నారు.





## జిల్లా శాఖ అసోసియేషన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని మంత్రికి వినతి

నల్లగొండ టౌన్,జనవరి12, జనం సాక్షి
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా శాఖ అసోసియేషన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆదివారం టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వినతి పత్రం అందజేసినవారిలో టీజీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రటరీలు జనరల్ సెక్రెటరీ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో సంక్రాంతి పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, మహిళలను గౌరవించాలని అన్నారు.ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలని అన్నారు.సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమర్చి మెడలో నుండి ఆభరణాలు దొంగలించే అవకాశం ఉందన్నారు.కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలని, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తాళం వెంట తీసుకెళ్లాలని, విలువైన వస్తువులు, ఆభరణాలు నగదు భద్రపరచుకోవాలని కోరారు. సీసీ టీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసంధానం చేసుకోవాలని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లి వివేకానంద విజ్ఞాన నిలయం గురుకుల ఉన్నత పాఠశాలలో 1996-2002 విద్యా సంవత్సరాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల తరువాత తర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కుంటూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులంతా తాము జీవితంలో స్థిరపడ్డ తీరు తెలుసుకొని ఒకరినొకరు అభినందించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.నాడు విద్యాబుద్దులు చెప్పి నేడు జీవితంలో తాము ఉన్నతంగా ఏదిగేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు హెచ్ఎం గోపాలకృష్ణ, టీచర్లు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, మొండికత్తి శ్రీనివాస్, పిన్నం రవి, అబ్దుల్లా, మనోహర్, మాధవి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సునీల్, సుధాకర్, సైదులు, పవన్, శ్రీకాంత్, రాధిక, ఫరీదా, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డిజన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియచేసిన ప్రజాప్రతినిధులు అభిమానులు, పిఎస్ఆర్ యువసేన సభ్యులు

మర్రిగూడ, డిసెంబర్ 12,( జనంసాక్షి)
మర్రిగూడ మండల మాజీ జడ్పిటిసిపాశం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ప్రజాప్రతినిధులు,అభిమానులు, పి, ఎస్,ఆర్ యువసేన సభ్యులు ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్బంగా ఆయన తో కేకు కట్ చేయించి శాలువాలతో పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు తినిపించుకున్నారు, ఈ సందర్బంగా అభిమానులు మాట్లాడుతూ భవిష్యత్తులో మర్రిగూడ మండల మరియు మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తో ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలనీ కోరారు ,ఈ కార్యక్రమంలో దామెర భీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, మండల నాయకులు పందుల పాండు గౌడ్, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, ఖుదాబక్షపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ నాయక్, జావెద్, కారింగు నర్సింహా, మోడల్ స్కూల్ ఛైర్మెన్ కృష్ణ, రాములు, శ్రీను గౌడ్, సూరిగి సందీప్, రాఘవేందర్, జంగయ్య, పాండు, వెంకటేష్, గిరి , వహీద్, లక్ష్మణ్, మరియుతదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి



పెన్ పహాడ్ జనవరి 12 (జనంసాక్షి)
యువకుడు ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కొంచెం లింగయ్య శైలజ దంపతుల కుమారుడు కొంచెం నిరంజన్ (అంజి)(22) డ్రైవర్ వృత్తి కొనసాగిస్తూ మద్యానికి బానిసై మనస్థాపం చెంది ఈనెల పదో తారీఖున గడ్డి మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం రాత్రి మృతి చెందాడు చిన్న వయసులో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన యువకుని పట్ల పలువురు గ్రామస్తులు, స్నేహితులు, విషాదం వ్యక్తం చేశారు.

## అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారే పర్యటన

చంద్రుగొండ (అశ్వారావుపేట) జనవరి 12 ,జనం సాక్షి:
అశ్వరావుపేట మండలంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం పర్యటించారు. మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైను పనులను పరిశీలించారు. కాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గురు పోటీలను ప్రారంభించారు. వినాయకపురం చిలకలు గండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఇటీవల నూతనంగా ఎన్నికైన టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ పల్లెల రామ లక్ష్మయ్య అశ్వరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎం నాగ కిషోర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జూపల్లి కోదండ వెంకట రామారావు లా సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.





## ఐరీస్ స్కూల్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మన సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐరీస్ స్కూల్ కరస్పాండెంట్ మన్నెం మురళీధర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని ఆ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తుగా అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు కరస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేయకుండా భవిష్యత్ తరాలకు తెలిసేలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐరీస్ స్కూల్ ప్రిన్సిపాల్ అనసూయ, టీచర్లు జ్యోతి, నవ్య, భవాని, రాధిక, అస్మా, సృజన, రవళిక, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎస్ బిజెపి అధ్యక్షుడు గా సంద్యాల సైదులు ఏకగ్రీవ ఎన్నిక



ఆత్మకూర్ ఎస్..(జనంసాక్షి):
భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండలం అధ్యక్షుడిగా గట్టిగల్లు గ్రామానికి సంద్యాల సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్ర పార్టీ ప్రకటించిన ప్రకటనలో సైదులు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గత 15 ఏళ్లుగా బిజెపిలో కీలకంగా ఉన్న సైదులు గట్టికల్లు ఉప సర్పంచ్ గా పనిచేశారు. గత ఏడాదికాలంగా బీ ఎస్ ఎన్ ఎల్ టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ గా పని చేస్తున్నారు. మండలంలో బిజెపి పార్టీ ఉన్నత కోసం అన్ని గ్రామాల్లో కార్యకర్తలు కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామనీ ఈ సందర్భంగా సైదులు తెలిపారు. ప్రజా సమస్యలపై ఉద్యమిచ్చేందుకు పార్టీ సహకారంతో ముందుకు వెళ్తానని, తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు శ్రేయోభి లాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 19 ఏళ్లకు కలిసిన తరగతి మిత్రులు గురువుల కు సన్మానం..

ఆత్మకూర్ ఎస్..(జనంసాక్షి):
మండల కేంద్రంలో జడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో 2005-2006 లో SSC చదివి19ఏళ్ళ క్రితం కలిసిన తరగతి మిత్రులు ఆదివారం నెమ్మికల్ శుభం ఫ%శీ%క్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాల ను నెమరు వేసుకుంటూ వివిధ స్థాయిల్లో ఉన్న మిత్రులు క్షేమ సమాచారాలు తీసుకొన్నారు. తమకు విద్యానందించిన గురువులను ఘనంగా సన్మానించారు.



# మద్యం మాఫియా "సిండి"కేట్ గాళ్ళు"..

వారి జీవితాలను బలితీస్తున్నారు.ప్రభుత్వం నిబంధనలను ఫ్లెక్సీ బ్యానర్లకు పరిమితం చేస్తూ ఎక్కువగా అమ్ముడు పోయే పేరుందిన మద్యం బ్రాండ్లను బెల్టు షాపులకు తరలిస్తూ ఏ రకమైన మద్యం కావాలన్నా బెల్టు షాపులకే వెళ్లాలి అనే విధంగా ప్రజలను ఏమార్చి ప్రభుత్వం కళ్ళు కప్పి అధికారులను ఏమార్చి సిండికేట్ గాళ్లు బెల్టు దందాను ప్రోత్సహిస్తున్నారు.దమ్మపేట మండల వ్యాప్తంగా బెల్టు దందా జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా వీరి వ్యవహారం నడుస్తుంది అనధికారం అయినప్పటికీ అధికారకంగా అధికారుల జాప్యంతోనే ఇదంతా జరుగుతుందా అని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.మండల వ్యాప్తంగా మద్యం మాఫియా దారులు రోజుకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారంటే ఇట్టే అర్థమవుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనధికారకంగా నిర్వహిస్తున్న మద్యం మాఫియా కనుసనల్లో నడుస్తున్న బెల్టు షాపుల దందాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.కొంతమంది మద్యం ప్రియులు అసలు ఇక్కడ దొరికేది నాణ్యమైన మద్యమేనా లేదా కల్తీ కి కేరాఫ్ గా మారిందా అనే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.ఇకనైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందో లేదో అని ప్రజలు వేచి చూస్తున్నారు.తమ శ్రమను దోచుకునే వారికి గులాములవుతారా లేక చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాలి అని ప్రజలు వాపోతున్నారు.





## దొరే పల్లిలో ముగ్గుల పోటీలు

### .. గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం

కనగల్లు. జనవరి 12 (జనం సాక్షి):

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని దోరేపల్లి గ్రామంలో బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడు మాదగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. మొదటి బహుమతి నకేర కంటి మానస కు 50 గ్రాముల వెండి పట్టీలు. రెండవ బహుమతి నర్సింగ్ దివ్య కు మిక్సీ. మూడవ బహుమతి సముద్రాల వసుమతికి పట్టుచీర. నాలుగవ బహుమతి చిన్నపాక మాధురికి 1016 రూపాయలను వీరికి నిర్వాహకులు అందజేసి పోటీలలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహకాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలోబి జె పి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాశమ్మ జిల్లా కౌన్సిల్ మెంబర్ పుల్కరం బిక్షం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాలకూరి సరిత మాద గోని ఏడుకొండలు పాలకూరి సైదులు మండల పార్టీ అధ్యక్షులు పరసనబోయిన భిక్షం. బుజ్జయ్య సైదులు శ్రవణ్ లింగయ్య గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హైవేపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

నల్లగొండ టౌన్, జనవరి12,జనం సాక్షి

సంక్రాంతి పండుగ సందర్భంగా హైద్రాబాద్ - విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తెలిపారు.వాహన దారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ,ఎస్పీ లు అన్నారు.రోడ్ల మీద వాహనాలు నిలవకుండా చర్యలు చేపట్టాలని, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందిని కోరారు.

## ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా నేత రొండి శ్రీనివాస్..

మాడ్గులపల్లి జనవరి 12 (జనంసాక్షి):

మండలంలోని ఆగామొత్కూరు గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న గంజి పాపయ్య విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ట్రాక్టరు పల్టీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందడం జరిగినది. ఈ సంఘటనకు గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ బాధ్యత వహిహించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయాన్నే సందర్శించిన నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కొలగొట్ల రాజశేఖర్ గంజి శ్రీను నరసయ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ట్రాక్టర్,ట్యాంకర్ బోల్తా మల్టీపార్పర్ వర్కర్ దుర్మారణం



మాడ్గులపల్లి జనవరి 12 (జనంసాక్షి):

ప్రమాదవశాత్తుగ్రామపంచాయతీ ట్రాక్టర్,ట్యాంకర్ బోల్తాపడ టంతో గ్రామపంచాయతీలోపనిచేస్తున్న మల్టీపార్పర్ వర్కర్ దుర్మా రణంచెందినసంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన గంజి పాపయ్య (40) గ్రామ పంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్నాడు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగూడెం ఆవాసంలో నీటిసరఫరా కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్ లో నీటిని నిప్పుకొని వెళ్ళాడు.ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకర్ టైరురాయిపైకి ఎక్కడంతో అదుపుతప్పి వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ తో సహా పల్టీ కొట్టింది. ఈప్రమాదం లో ట్రాక్టర్ నునడుపుతున్న మల్టీ పర్పస్ వర్కర్ గంజి పాపయ్య ట్రాక్టర్ ఇంజన్ కింద పడిఅక్కడికక్కడే దుర్మారణంచెందాడు.మృతునికి భార్య గంజి స్రవంతితో పాటుకుమారుడుఉన్నారు. పాపయ్య ఆకస్మిక మరణంతో ఆగామోత్కూర్ గ్రామపంచాయతీలోవిషాదచాయాలుఅలుముకున్నాయి.

## భువనగిరి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడి హేయమైన చర్య

### నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్

మర్రిగూడ , డిసెంబర్ 12,( జనంసాక్షి)



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రశ్నించిన ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టడంతో కాంగ్రెస్ నాయకులు గూండాలుగా వ్యవహరించి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి కార్యకర్తలను బెదిరించడం మంచిది కాదని మాజీ ఎంపీటీసీ సరితా నగేష్ స్థానిక విలేకరుల సమావేశం లో మాట్లాడారు, బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుంది ప్రెస్ మీట్ ని సాకుగా చూపిస్తూ పార్టీ కార్యాలయం పైన దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు, ఇలాంటి దాడులు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు ఇలాంటి చర్యలు మళ్లీ పునరావతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

## స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలి

### నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్



మర్రిగూడ, డిసెంబర్ 12,( జనంసాక్షి)

స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్ పిలుపునిచ్చారు,ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మర్రిగూడ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి భారీ గజమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.సుమారుగా 80 యూనిట్ల రక్తదానం చేయడం గొప్ప విషయమని యువతను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి ,నిర్వాహకులు వెంకటపేట ఆంజనేయులు, పొనుగోటి దామోదర్ రావు సిలివేరు రఘు, వెంకటం పేట దశరథ ,నరసింహ, శేఖర్, విజయ్ కాంత్, నగేష్, రఘు, పాండు ,రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి ఉత్తమ సేంద్రియ అవార్డు గ్రహీత బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి

మోత్కూర్ జనవరి 13 జనం సాక్షి :

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం యువ రైతు అయినటువంటి బిర్లపాటి గోవర్ధన్ రెడ్డికి రాణి రుద్రమదేవి ఉత్తమ సేంద్రియ అవార్డు అందుకోవడం జరిగినది. ఆదిగురు భారత సంఘం ఆధ్వర్యంలో వరంగల్ లో



నిర్వహించినటువంటి సేంద్రియ వ్యవసాయంలో ఉత్తమ ఫలితాలను సాధించినటువంటి బిల్లాపార్టీ గోవర్ధన్ రెడ్డికి ఉత్తమ సేంద్రియ అవార్డు పురస్కారం, ప్రశంస పత్రం అందుకోవడం జరిగినది. రసాయన రహిత పకృతి గోదారిత పంటలను పండిస్తూ ముందు తరానికి ఆదర్శంగా నిలుస్తూ పకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నటువంటి యువ రైతు

# యువత చెడు మార్గంలో వెళ్లకుండా విద్య క్రీడలపై దృష్టి సాధించాలి

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..



బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో పలు ప్రైవేటు కార్యక్రమాలలో ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణ యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి టోర్లమెంటును ప్రారంభించారు. అనంతరం రెండు టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు అనంతరం ఆయనే బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. స్నేహితుడిని చిరకాలం గుర్తుంచుకునేలా అతని పేరుపై క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా విద్య క్రీడలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని తెలియజేశారు . క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కంది రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు . గుండెపోటుతో మరణించిన వనిపంటి చెన్నారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సారపాక గాంధీనగర్లో గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ (జిపిఎల్ )క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఇరుజట్ల సభ్యులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి, పినపాక నియోజకవర్గం బర్ల నాగమణి , మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు ,భజన ప్రసాద్ , కైపు శ్రీనివాసరెడ్డి , బిజ్జం వెంకటేశ్వర రెడ్డి బెల్లంకొండ వాసుదేవరావు ,చంటి రమేష్ , బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ ,చిప్పా రాజు , శనగ కిషోర్, ప్రవీణ్, మహేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



– ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలను బూర్గం పహాడ్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేశారు. నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు అందించారు.





## చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల

కల్లూరు జనవరి 12(జనం సాక్షి)

కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీ సీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గ దంపతుల మనవడు చి", తన్విక్ రాఘవరెడ్డి, పుట్టినరోజు, మనువరాలు చి "తారారెడ్డి అన్నప్రాసన వేడుక కార్యక్రమం కల్లూరు పట్టణంలో గల డీఎస్పీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ %ం%గృహ నిర్మాణం,ఐ అండ్ పిఆర్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ %ం%, సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, తదితరులు కాంగ్రెస్ శ్రేణులతో కలసి చిన్నారుల వేడుకల కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న తన్విక్ రాఘవరెడ్డి, , అన్నప్రాసన వేడుక జరుపుకుంటున్న తారా రెడ్డి చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. చిరంజీవుల తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కనకదుర్గ దంపతులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులుతో పాటు,మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం రామారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

### బాధితుడికి అండగా నిలిచిన తడక రమేష్



భూదాన్ పోచంపల్లి, జనవరి 12(జనం సాక్షి):పురపాలక పరిధిలోని ముక్తాపూర్ కు చెందిన ఇట్టమోని బాలరాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి రెండు కాళ్లు, నడుముకు గాయం కావడం వల్ల ఇంటికే పరిమితం అవడంతో ఆదివారం నాడు టి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ ఆయనను పరామర్శించి ఫౌండేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ యువసేన అధ్యక్షులు వనందాస్ ప్రవీణ్, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, సన్న నరసింహ, కొండమడుగు ఎల్లస్వామి, ఇట్టమోని నరేందర్, నార్లకంటి రాంరెడ్డి, ఇట్టమోని మహేష్, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, బండారు శేఖర్ రెడ్డి, ఇట్టమోని నరసింహ, సిద్ధగోని మహేష్, గోదాసు శ్రీశైలం, శ్రీరాం, పాండు, గోలనకొండ శ్రీశైలం, బండారు వినోద్ రెడ్డి, ఎల్లయ్య, దయాకర్, ఎట్టమని మహేష్, రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద బోధనలు ఆశయాలను పెంపొందించాలి

నల్లగొండ టౌన్,జనవరి12, జనం సాక్షి

స్వామి వివేకానంద జయంతిని స్థానిక హైదరాబాద్ రోడ్డులో నల్లగొండ నందు స్వామి వివేకానంద విగ్రహం వద్ద తపస్ అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరుగు శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో,ఉపాధ్యాయుల్లో వివేకానంద బోధనలు ఆశయాలను పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ్ శారీరక్ ప్రముక్ బీ. కన్నయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద అమెరికాలోని చికాగోలో చేసిన ప్రసంగం ప్రపంచం నలుమూలల హిందూ ధర్మ,సనాతన ధర్మం విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పాడు అన్నారు.ఆయన భావజాలాన్ని అనుసరించాలని,అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ఆ,ర్డీవో అశోక్ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాసులు,రాష్ట్ర ప్రశిక్షణ కో కన్వీనర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి,రేణిగుంట్ల రాజశేఖర్ మురళి ,శ్రీనివాస్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశ అనంతరం వివిధ పాఠశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఆర్డీవో,ఎంఆర్ఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్వి హాస్పిటల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుని ఉపన్యాసాలు ప్రపంచ ప్రజలకు దేశ ఔన్నత్యాన్ని తెలియజేశాయని అన్నారు.యువకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ ఉద్యోగుల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరు యాదగిరి గౌడ్, మునగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఎలుగూరి కిరణ్ గౌడ్, కార్యదర్శులు అబ్బగోని వెంకటయ్య గౌడ్, చీకూరి అనిల్ గౌడ్, మండవ నరేష్ గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసిన శివ శంకర్ ఏజన్సీస్ యజమాని కజ్జం సుధాకర్



గుర్రంపోడుజనవరి 12(జనం సాక్షి): మండలం కొప్పోల్ గ్రామంలో ఆదివారం శివ శంకర్ ఏజన్సీస్ యజమాని కజ్జం సుధాకర్ వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సుమారు 100 మంది వృద్దులకు తమ వంతు సాయంగా దుప్పట్లు పంచానని, ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, జెల్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## భీమినపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### వృద్ధులకు స్వెటర్ల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, జనవరి 12(జనం సాక్షి):

మండలంలోని భీమనపల్లి గ్రామంలోని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన డాక్టర్ కొత్త శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో 250 మంది రోగులకు షుగర్, బ్లడ్ టెస్టులతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేశారు. అనంతరం కొత్త పర్వత రెడ్డి ఆర్థిక సహాయంతో 200 మంది వృద్ధులకు స్వెటర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనిరెడ్డి జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్డమోని వెంకటేశం, ఈరటి మల్లేశం ప్రధాన కార్యదర్శి కర్నాటి పాండు, కార్యదర్శి సభ్యులు సిలివేరు శేఖర్, యాట కైలాసం, బద్దం లక్ష్మారెడ్డి, గంగాదేవి రాజు, చందాల సత్తిరెడ్డి, తండాల సుధాకర్ రెడ్డి, విజయ ప్రకాష్ రెడ్డి, చిలువేరు నరసింహ, మేకల కృష్ణ, బురుగు భాను తదితరులు పాల్గొన్నారు.

